

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ
గోదావరి జిల్లా

శుక్రవారం,30 మే 2025

8 పేజీలు


## ఆరోగ్యకరమైన జీవన విధానానికి

# యోగా దోహదం

**- యోగాంధ్రలో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి జేసీ పి.ధాత్రిరెడ్డి**





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం ద్వారకా తిరుమలలోని హరిత హెూటల్ వద్ద జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, ఆర్డీఓ రమణ, ప్రజలతో కలిసి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతీ ఒక్కరూ ఒత్తిడితో కూడిన జీవనం గడుపుతున్నారని,యోగా ద్వారా మానసిక, శారీరక దృఢత్వం కలుగుతుందని,యోగాను ప్రతీఒక్కరువారి జీవనశైలిభాగంగా చేసుకోవాలన్నారు. జూన్, 21 వతేదీన ప్రపంచ యోగ దినోత్సవాన్ని మన రాష్ట్రంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించడం మనకు ఎంతో గర్వకారణమన్నారు.

జిల్లాలో వెయ్యి మందికి పైగా యోగా ట్రైనర్లను గుర్తించామని, వారితో జిల్లా వ్యాప్తంగా మే,21వ తేదీ నుండి జూన్,21వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాలలోని ప్రజలతో యోగాభ్యాసన చేయించడంతో పాటు,యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.యోగాంధ్ర కార్యక్రమం ద్వారా జిల్లాలోని పర్యాటక ప్రాంతాలలో 4 రోజులుపాటు యోగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజలతో యోగాభ్యాసన చేయిస్తున్నామన్నారు.

- తరువాయి 2లో..

# చంద్రబాబును కలిసిన రామరాజు



**కడప/నర్సాపురం, మేజర్‌న్యూస్ :** కడపలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్రమహానాడులో నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. ఈకార్యక్రమంలోరాష్ట్ర మత్స్యకార సహకార సంఘాలసమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు. పట్టణ అధ్యక్షులు జక్కంశ్రీ మన్నారాయణ,నరసాపురం మండల అధ్యక్షులు వాతాడ ఉమామహేశ్వరరావు, మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, మాజీ ఎంపీపి కత్తి మండలం ముత్యాలరావు నియోజవర్గ నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ,మండల,జిల్లాస్థాయిల్లో యోగాంధ్ర

**జిల్లా కేంద్రంలో ప్రతిరోజు ఒక కార్యక్రమం : జిల్లా కలెక్టర్ నాగరాణి**





**భీమవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేసేందుకు భారీ ప్రణాళికను రూపొందించి అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా కేంద్రం భీమవరం అల్లూరి సీతారామరాజు స్మృతివనం నందు ఏర్పాటుచేసిన యోగ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా పాల్గొని యోగాసనాలను అభ్యసించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గ్రామ, మండల, జిల్లా స్థాయిలో విస్తృత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడానికి ఆయా స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు స్మృతి వనం వద్ద యోగా స్ట్రీట్‌ను ఏర్పాటు చేసి, ప్రతిరోజూ ఒక కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. రోజుకో మండలం చొప్పున ఎంపిక చేసి ర్యాలీలు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. యోగా మంత్ కార్యక్రమంలో భాగంగా వందమంది మాస్టర్ ట్రైనర్లను ఎంపిక చేసి ఒక్కొక్కరు 50 మంది చొప్పున ట్రైనర్లను తీర్చిదిద్దేలా మూడు రోజులపాటు శిక్షణను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వీరు మండల, గ్రామ పరిధిలో శిక్షణ అందజేస్తారన్నారు.జూన్ 9వ తేదీ మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌లో, 16వ తేదీ భీమవరం అల్లూరి సీతారామ రాజు స్మృతి వనం వద్ద, 19వ తేదీ భీమవరం డియన్‌ఆర్ కాలేజీ, నరసాపురం వైయన్‌యం కళాశాలలో 5వేలు మందితో యోగాంధ్ర

- తరువాయి 2లో..



# అడ్డూ అదుపూ లేని అక్రమ మట్టి తవ్వకాల జోరు

**- జిల్లా,డివిజనల్ అధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలి**

**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టీ.నర్సాపురం మండలంలో అక్రమ మట్టి తవ్వకాల జోరు రోజురోజుకు పెరుగుతోంది. గత కొన్ని రోజులుగా ఈ తంతు కొనసాగుతోంది. అడ్డు అదుపు లేకుండా ట్రాక్టర్ల పై మట్టి తవ్వకాలు నిరంతరాయంగా జరుగుతున్నా అడ్డుకునే వారు ఎవరూ లేరు. అక్రమ మట్టి తవ్వకాల వెనుక అసలు ఎవరు ఉన్నారనే విషయంపై ఆరా తీసే వారే కరువయ్యారు. ఒక నిరుపేద నూతన ఇల్లు నిర్మాణానికి మట్టి తోలాలి అంటే ఎక్కడ లేని ఆంక్షలు ఇక్కడే ఉంటాయి.

- తరువాయి 2లో..

# ఎన్‌పిసిఐ విధానం క్రింద ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలి

## తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ అర్హులు ఖాతాల్లో జమ కోసం అవసరం

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా త్వరలో అమలు చేసే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ పథకాలకు నగదును నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాలకు జమ చేయటానికి వారి ఖాతాలను ఎన్‌పిసిఐ విధానం కింద ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని ఏలూరు డివిజనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసెస్ ఎస్. శ్రీకర్ బాబు సోమవారం తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ది చేకూరటానికి వారి బ్యాంక్ ఖాతాలు ఆధార్‌తో లింకు అయ్యి వుండాలన్నారు. దీని నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంబంధిత ప్రాజెక్ట్ డైరెక్టర్,జిఎస్ డబ్ల్యూఎస్ (సచివాలయ సిబ్బంది) వారికి తగు సూచనలు ఇవ్వటంజరిగిందన్నారు.వారి సూచనలకు అనుగుణముగా ప్రజలందరూ తమ బ్యాంక్ ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకోవాలసిందిగా తపాలా శాఖ నుండి విజ్ఞప్తి చేయటమైనదన్నారు. ప్రస్తుతానికి మన ఏలూరు జిల్లా లో సుమారుగా 7వేల మంది కి ఇంకనూ బ్యాంక్ ఖాతాలకి ఆధార సీడింగ్ లేకుండా వున్నాయన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని వారు కేవలం 200 రూపాయలతో తపాలా శాఖ అనుబంధ సంస్థ ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ఖాతా ఓపెన్ చేసుకొని ఆ ఖాతాకు ఆధార్ ను అనుసంధానం చేసుకొనే ప్రక్రియ ప్రతీ పోస్ట్ ఆఫీసు నందు కలదు. దీని కొరకు ఈ నెల 31 నుండి జూన్ 4 వరకు స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడానికి పోస్టల్ శాఖ తగిన ఏర్పాట్లు చేయటం జరుగుతుంది. ప్రజలు మీ సమీపంలోని పోస్ట్ ఆఫీసు ను సంప్రదించినయెడల పోస్టల్ సిబ్బంది ప్రజలకు ఎటువంటి ధృవీకరణ పత్రాలు సమర్పించనవసరం లేకుండా ఖాతాలను ఓపెన్ చేసి ఆధార్‌ను అనుసంధానం చేసుకోగలరు.వీటితోపాటు నేఫ్ట్, ఫోనేపే, గూగుల్ పే తదితర యాప్ లకు లింకేజ్ చేసుకునే సదుపాయం వర్తిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్దిదారులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కొరకు కె.రాజేష్, సీనియర్ బ్రాంచి మేనేజరు, ఇండియన్ పోస్టు పేమెంట్స్ బ్యాంకు ఏలూరు వారిని సంప్రదించవచ్చున్నారు. మీ ఊరు ప్రాంతంలలోనే ప్రత్యేక ఏర్పాట్లు చేసి అవసరమున్న అందరికీ ఆధార్ అనుసంధారిత ఖాతాలను చేసుకొనే ఏర్పాటు ను చేస్తారన్నారు. ప్రజలందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని సంక్షేమ పథకాల లబ్ది ఎటువంటి ఆటంకము లేకుండా చేసుకోవాలని ఆయన కోరారు.

## నేడు రంగాపురం విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో విద్యుత్ నిలిపివేత

**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** లింగపాలెం మండలం రంగాపురం విద్యుత్ ఉపకేంద్రం నందు ఈ నెల 30వ తేదీ శుక్రవారం సబ్ స్టేషన్ మరమ్మత్తులు,ట్రీ కటింగ్ నిమిత్త ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుంతని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక రంగాపురం విద్యుత్ ఉప కేంద్ర పరిధిలోని రంగాపురం, గోకవరం, పుప్పాల వారి గూడెం, అన్నపనేని వారి గూడెం, ములగలంపాడు, కొత్తపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును కావున వినియోగదారులు గమనించి సహకరించవలసిందిగా కోరారు.

## నేడు ధర్మాజీగూడెం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**లింగపాలెం,మేజర్ న్యూస్ :** లింగపాలెం మండలం ధర్మాజీగూడెం సెక్షన్ పరిధిలో ఉన్న 33/11 కెవి ధర్మాజీగూడెం సబ్ స్టేషన్లో మరమ్మత్తుల పనుల కొరకు ఈ నెల 30 శుక్రవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.అందువల్ల 33/11 కెవి ధర్మాజీగూడెం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న, ధర్మాజీగూడెం, కాటమరెడ్డిపల్లి ,కొనిజర్ల , మట్టంగూడెం ,టిసిహెచ్‌ఆర్ పాలెం, అయ్యప్పరాజు గూడెం, కలరాయణగూడెం, గ్రామాలు పరిసర ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.కనుక వినియోగదారులు గమనించి, సహకరించ వలసినదిగా కోరారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎన్నో సమస్యలు



**ఇరగవరం మేజర్‌న్యూస్ :** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం ఎన్నో సమస్యలకు నిలయంగా మారింది. విద్యుత్ సమస్యల పరిష్కారానికి నెలలో నాలుగు రోజులు పూర్తిగా కేటాయించిన కొన్ని ప్రమాదకరమైన సమస్యలపై దృష్టిసరించకపోవడం విమర్శలకు దారితీస్తుంది. మండలంలోని ఇరగవరం సబ్ స్టేషన్ నుండి గోపాలపురం వాన్ బరీ (డి. ఓ. సి.)కెమికల్ ఫ్యాక్టరీకి వెళ్లే విద్యుత్ లైన్ అతి ప్రమాదకరంగా మారింది. 11కె.వి విద్యుత్ లైన్ పునరుద్ధరణకు స్తంబాలు నిర్మించారు. కానీ వాటికీ బిగించవలసిన విద్యుత్ వైర్లు బిగించలేదు దింతో ఈ వైర్లు సైడ్ కి వాలిపోయి ప్రమాదకరంగా మారాయి. నిత్యం అదే దారిలో వెళ్లే విద్యుత్ అధికారులు సరియైన చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. విద్యుత్ లైన్లు వల్ల కొన్ని ప్రమాదాలు జరిగిన స్పందించడంలేదని పలువురు విమర్శిస్తున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు కాకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి 11కెవి విద్యుత్‌లైన్‌పునరుద్ధరణచేయాలనిపలువురు కోరుతున్నారు.

# శాఖా గ్రంధాలయంలో స్వచ్ఛ ఆంధ్రపై పోటీ



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయం లో జరుగుతున్నవేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా గురువారం చిత్రలేఖనం “స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర” అనే అంశాలపై పోటీలు నిర్వహించారు. వనిత క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ సిరిగినీడి రాజ్యలక్ష్మి ఈ పోటీలో నిర్వహించారు. అనంతరం పుస్తక పఠనం, పొడుపు కథలు విప్పడం కథలు చెప్పడం చెప్పించడం చిన్నచిన్న ఆటలు ఆడించడం, డాన్స్ క్లాస్లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వనిత క్లబ్ కార్యదర్శి స్వర్ణ లత, డాక్టర్ అమ్మాజీ,సిహెచ్ శ్రీనివాస్ స్కూల్ అసిస్టెంట్ సత్యనారాయణ, మిమిక్రీ ఆర్టిస్ట్ సూర్యం బాబు తదితరులు పాల్గొన్నారు. “విజ్ఞాన మందిరం” గా ఉన్న గ్రంథాలయాన్ని అందరూ ఉపయోగించు కోవాల్సిందిగా గ్రేడ్ వన్ లైబ్రేరియన్ కెజెఎస్ఎల్ కుమారి కోరారు.

## గోదావరిలో దూకిన యువకుడి మృత దేహం లభ్యం

**యలమంచిలి,మేజర్‌న్యూస్:** యలమంచిలి మండలంలోని చించినాడ వశిష్ట గోదావరి నదిలో ఓ యువకుని మృతదేహాన్ని యలమంచిలి పోలీసులు గురువారం గుర్తించారు. ఆ యువకుడు భీమవరం మండలం తాడేరు గ్రామానికి చెందిన షేక్ కాసు(24)గా గుర్తించారు. తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు బుధవారం సెల్ ఫోన్,మోటర్ బైక్ ఆధారంగా కేసు నమోదు చేసినట్లు యలమంచిలి ఎస్.ఐ కె. గురవయ్య తెలిపారు.గోదావరి నదిలో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహాన్ని గుర్తించటట్లు చెప్పారు. శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వాసు పత్రికి తరలించినట్లు పోలీసులుతెలిపారు.మృతదేహాన్నియువకుని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై కె.గురవయ్య తెలిపారు.

## ఆరోగ్యకరమైన జీవన విధానానికి యోగా దోహదం

మొదటిపేజి తరువాయి

గ్రామ, మండల, జిల్లాస్థాయిలో యోగాంధ్ర పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ, వార్డుస్థాయిలో ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు మండల స్థాయిలో జూన్ 2 నుంచి 7వ తేదీ వరకు, జిల్లాస్థాయిలో జూన్ 9నుంచి14వ తేదీ వరకు నిర్వహిస్తు న్నామన్నారు. అలాగే జూన్ 16 నుంచి 18 వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు ఉంటాయన్నారు.ఈపోటీల్లో పాల్గొనేందుకు స్థానిక సచివాలయాల్లో సంప్రదించి సంబంధిత యోగా పోటీల్లో పాల్గొనాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యోగా యాప్‌లో ప్రతీ ఒక్కరు రిజిస్టర్ కావాలని, జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమంలో 8 లక్షల రిజిస్ట్రేషన్లు లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్షా40 వేల మంది నమోదు చేసుకున్నారన్నారు. యోగా కార్యక్రమం ద్వారా కలిగే ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రతీ ఒక్కరూ యోగాభ్యాసం చేయాలనీ కలెక్టర్ వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.మాలిని,పర్యాటకఅభివృద్ధిఅధికారిపట్టాభిరామయ్య, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, యోగాశిక్షకులు జి.విజయలక్ష్మి, సిహెచ్.శివ,కె.వినోద్ కుమార్,ప్రభృతులు పాల్గొన్నారు.

## గ్రామ,మండల,జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర

మొదటిపేజి తరువాయి

కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తామని ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వివిధ స్థాయిల్లో యోగ పోటీలను గ్రామ, వార్డు స్థాయిలలో మే 26 నుండి ప్రారంభించడం జరిగిందని,మే30తోఈపోటీలు ముగుస్తాయన్నారు. అలాగే మండల స్థాయిలో జూన్ 2నుండి జూన్ 7వరకు, జిల్లా స్థాయిలో జూన్9నుండిజూన్14వరకు పోటీలను నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఉత్తమ యోగా పాట, ఉత్తమ యోగా పెయింటింగ్, ఉత్తమ యోగా వ్యాసం, తదితర అంశాలలో విజేతలను ప్రకటించి జూన్ 17,18న బహుమతులను అందజేయడం జరుగుతుంద న్నారు. జూన్ 2న రంగోలి పోటీలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా భారీఎత్తున యోగా ప్రదర్శనా కార్యక్రమంకు సన్నాహక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఇ.నారాయణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఏవి అప్పారావు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ కీర్తి శ్రవణ్, ఆయుష్ శాఖ డాక్టర్ హరి శ్రీనివాస్, యోగా మాస్టర్ ట్రైనీలు యు. వెంకటేశ్వర రాజు, పి.భవాని, పి.రోహిణి, ఇశా ఫౌండేషన్ భీమవరం కోఆర్డినేటర్ డాక్టర్ డి.విజయ, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, అల్లూరి సీతారామరాజు సేవ సమితి యోగ మాస్టర్ బిహెచ్‌వి సత్యనారాయణ రాజు, స్థానిక ప్రజలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డూ అదుపూ లేని అక్రమ మట్టి తవ్వకాల జోరు

మొదటిపేజి తరువాయి

బడా బాబులు అయితే పంచాయతీ ఆమోదం లేకుండానే లేఔట్లకు మాత్రం ట్రాక్టర్ ట్రక్కులతో లెక్కలేనన్ని ట్రిప్పులు మట్టి డంపింగ్ అవుతూ ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసి చూడకుండా ఉండడానికి కారణం ముడుపులు అందుతున్నాయని బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. టీ.నర్సాపురం మండలంలో నిత్యం పొలాలకు మెరువ చేసుకోవటం అనే సాకుతో ముందు డంపింగ్ చేస్తూ ఉంటారు. తర్వాత లేఅవుట్ లెవెలింగ్. లేఔట్ లో కూడా పూర్తిస్థాయిలో పంచాయతీ ఆమోదం ఉండదు. సుమారు 10 ఎకరాలు ఉంటే దాంట్లో మూడు ఎకరాలు మాత్రమే పంచాయతీ అప్రూవల్ చేయించి మిగిలిన ఏడెకరాలు నాన్ అప్రూవల్ అయినా స్థలాలు అమ్ముతూనే ఉంటారు. అమాయక ప్రజలు తెలిసో తెలియక కొనుక్కొని తర్వాత చాలా ఇబ్బంది పడుతున్నారు. అటు ఎవరికీ చెప్పుకోలేక ఇబ్బంది పడుతూనే ఉంటారు. ఇదివరకు మట్టి ట్రిప్పు కు రేటు 250 రూపాయలు ఉండేది.ఇప్పుడు 400 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఈ మట్టి కూడా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పరిధిలో ఉన్న చెరువులది. ఇంత జరుగుతున్నా అటు ఇరిగేషన్ శాఖ అధికారులు కాని,ఇటు మండల అధికారులు కాని చూసి చూడనట్టు ఉండటం చూస్తుంటే బహిరంగంగా చెప్పుకునేది నిజమా అనే సందేహం కలుగుతోంది. కాగా రాత్రి అనక పగలనక విచ్చలవిడిగా ట్రాక్టర్లు నడుస్తూనే ఉంటాయి. అందులో వేసవి కాలం సెలవులు కావడంతో విద్యార్థులు కూడా ట్రాక్టర్ల నడపటం చూస్తుంటే రోడ్లపైవెళ్లేవాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు,డివిజనల్ అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పాలస్తీనా ముఖచిత్రం పుస్తకావిష్కరణ




**ఏలూరు,మేజర్‌న్యూస్:**స్థానికస్ఫూర్తి భవన్‌లో రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) ప్రచురించిన 'పాలస్తీనా ముఖచిత్రం' పుస్తకాన్ని రై.కూ.సం(ఆం.ప్ర) రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.నాగరాజు ఆవిష్కరించి మొదటి పుస్తకాన్ని డాక్టర్ రావి గోపాలకృష్ణయ్యకి అందజెశారు. ముఖ్య వక్తగా విచ్చేసిన రై.కూ.సం(ఆం.ప్ర) రాష్ట్ర అధ్యక్షులు సింహాద్రి ఝాన్సీ మాట్లాడుతూ రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీల బారి నుంచి, ఫాసిస్టుల నుంచి రక్షణ పొందేందుకు ఆశ్రయం కోసం వచ్చిన యూదులు,ఏకంగా నీడ నిచ్చిన చెట్టునే దురాక్రమణ చేశారని ఇజ్రాయెల్‌పై ధ్వజమెత్తారు. ఆమెరికా అండదండలతో,సామ్రాజ్యవాద దేశాల కనుసన్నలతోనే ఇజ్రాయెల్, పాలస్తీనాపై దురాక్రమణ యుద్ధం చేస్తుందన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం మధ్య ఆసియా దేశాలలో తన పట్టు కోసం,ముడి చమురును కొల్లగొట్టడం కోసం,జల రవాణాను తనఆధీనంలో ఉంచుకునేందుకు ఇజ్రాయెల్‌ని పెంచి పోషించిందన్నారు.పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ నరమేధాన్ని ఖండిస్తూ ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన లక్షలాదిమంది ప్రజలు తమ నిరసనను పెద్ద ఎత్తున తెలియజేస్తున్నారనీ,కానీ మన దేశ పాలకులు మాత్రం ఇజ్రాయిల్‌కు మద్దతునిస్తున్నారన్నారు. బికెఎమ్‌యు జిల్లా అధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాలస్తీనా కోసం ఏ గొంతు మాట్లాడని, ప్రశ్నించని సమయంలో రైతు కూలీ సంఘం వారి కోసం ఒక గొంతై మాట్లాడుతూ, పాలస్తీనాకు అండగా ఉండాలని ఒక చారిత్రకనేపథ్యం కలిగిన పుస్తకాన్ని రూపొందించటంగొప్ప విషయమన్నారు. ఈ సభకు రైతు కూలీ సంఘం(ఆం.ప్ర) ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి ఎస్.కె.బాషా అధ్యక్షత వహించారు.

## ఎమ్మెల్యే ,అధికారుల దృష్టికి ఉపాధి కూలీల సమస్యలు

**– జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ పథకం పనులలో కూలీలకు ఉన్న సమస్యలను తెలుసుకుని స్థానిక శాసనసభ్యులకు ఉన్నత అధికారుల దృష్టికితీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము పేర్కొన్నారు.గురువారం అంకన్న గూడెం గ్రామంలో ఉపాధి కూలీలతో మాటా మంచి నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి అవసరమే పలుఅంశాలనుతెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఉపాధి కూలీల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి,అలాగే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కూలీలకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.కూటమిప్రభుత్వంఅన్నివర్గాలవారికిసంక్షేమం అందించేందుకు కృషి చేస్తున్నట్లుఈసందర్భంగా పేర్కొన్నారు. వీరితో పాటు కోలా మధు జనసేన నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** ఉన్నత న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు నరసాపురం మండల న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు హాల్ నందు ప్యానెల్ లాయర్స్, లీగల్ సర్వీసెస్ సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు కు పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013"పై నిర్వహించిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి జి.గంగరాజు పాల్గొన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అందరూ ఫోక్సో (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ యాక్ట్' తెలుసుకోవాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈచట్టం పై ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ప్రతి డిపార్ట్మెంట్‌లోని 'అంతర్గత పిర్యాదులు కమిటీ" ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

స్త్రీ, పురుషులు పని చేసే ప్రదేశంలో లైంగిక వేధింపులకు గురై ,ఎవరికి చెప్పుకోలేక మానసికంగా క్రూంగిపోకుండ, ఆత్మహత్యలకు గురికాకుండా,ఈ అంతర్గత పిర్యాదులు కమిటీలో బాధితులు పిర్యాదు చేసుకోవాలని న్యాయమూర్తి తెలిపారు. డిపార్ట్మెంట్ ఉన్నత అధికారులు ఈ పిర్యాదులు పరిశీలించి లైంగికంగా బాదించిన వారికి శిక్షలు విధిస్తారని, ఇతరులకు ఇబ్బంది కలిగేలా కంటి చూపుతో చూసినా,సైగలు చేసిన,మేసేజ్‌లు పంపిన,టచ్ చేసిన కూడా ఫోక్సో యాక్ట్ కింద పరిగణిస్తారన్నారు.

## శ్రీ దత్తసాయి ఆలయంలో ప్రత్యేక పూజలు



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండల కేంద్రంలో స్థానిక శ్రీ దత్తసాయి ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతపోలవరం గ్రామానికి చెందిన పలివెల నాగజ్యోతి 108 కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఆలయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకం, శ్రీదత్తసాయి అర్చనలు అభిషేకాలు అర్చకులు ర్యాలి కృష్ణప్రసాద్ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణం బయట అన్నదానసత్రంలో అమెరికాలో స్థిరపడిని ప్రవాస ఆంధ్రులు ఆకుల రాజీవ్ సౌజన్యల కుమారుడు ప్రణీత్ పుట్టినరోజు సందర్భంగా భక్తులకు పేదలకు అన్నదానం నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## ముందుగానే లబ్దిదారుల చెంతకు పెన్షన్ల పంపిణీ

**: ఎంపిడిఒ చెరుకూరి**



**పోలవరం,మేజర్‌న్యూస్ :** పోలవరం మండలంలో జూన్ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఒకరోజు ముందుగానే లబ్బిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఎంపిడిఒ చెరుకూరి శ్రీనివాస్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 1వ తేదీ ఆదివారం రావడంతో మే 31తేదీ ఉదయం 6గంటల నుండి పించను లబ్దిదారుల ఇళ్ళ వద్దనే పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని లబ్దిదారులు ఇళ్ళవద్దనే ఉండాలని పెన్షన్ సొమ్ముల కోసం ఎక్కడికీ వెళ్ళనవసరం లేదని సూచించారు.

## ఉపాధి హామీ శ్రామికులకు కూల్ డ్రింక్స్ పంపిణీ



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోనీ ఉపాధి హామీ కార్మికులకు రోహిణి కార్తెతో మండుతున్న ఎండలకు ఉపశమనంగా రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు ఆదేశాలను అనుసరించి ప్రతిరోజు లాగానే గురువారం దాత రాయపూడి భవాని ప్రసాద్. జివిఎస్వి ఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సౌజన్యంతో శ్రామికులకు మాజీ ప్రెసిడెంట్ దొడ్డ ఏడుకొండలు. రూరల్ గ్రామ టిడిపి ప్రధాన కార్యదర్శి అంబటి శేషగిరి పంపిణీ చేశారు.ఈసందర్భంగా శేషగిరి మాట్లాడుతూ కాలువలో పేరుకుపోయిన చెత్త చెదారం. దుర్గంధంతో కూడిన చెత్తను తొలగిస్తున్న శ్రామికులు చాలా అభినందనీయమని వారు చేసే సేవను గుర్తించి దాతలు ద్వారా ఈచిరు సహాయం చేస్తున్నామని. వచ్చే వర్షాకాలంలో గ్రామ ప్రజలు. పట్టణ ప్రజలు సీజనల్ వ్యాధులతో బాధపడకుండా ఈ కార్యక్రమాన్ని జరుగుతున్నందుకు ప్రభుత్వం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దిండి లక్ష్మణ్‌యాదవ్.కొండేటి సూర్య నారాయణ. భూపతి సుబ్బన్న. భూపతి లక్ష్మణరావు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులకు బలైన భాస్కరరావు కుటుంబాన్ని ఆదుకోవాలి

**పెదవేగి,మేజర్ న్యూస్ :** ప్రవేట్ ఫైనాన్స్ కంపెనీలు ఆగడాల అరికట్టాలని వారు చేసే దౌర్జన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నాడు పెదవేగి మండలం కే.కన్నాపురం గ్రామంలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ యాజమాన్యం వేధింపులు తట్టుకోలేక చనిపోయిన భాస్కరరావు కుటుంబాన్ని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకత్వం ప్రజాసంఘాల నాయకులు పరామర్శించారు. కుటుంబంలో పెద్దదిక్కు అయినా భాస్కరరావు చనిపోవడం కుటుంబానికి తీరనిలోటని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి భాస్కరరావు మృతికి సంతాపం తెలిపారు.

ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీల దౌర్జన్యంతో పెదవేగి మండలం కె.కన్నాపురం గ్రామానికి చెందిన కమిలి భాస్కరరావు ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. ఇంటిదగ్గర మహిళలపై ఇష్టానుసారం అసభ్యకరంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు.భాస్కరరావు ఇంటి దగ్గర లైన సమయంలో ఇంటిలో ఉన్న సామాను బయటపడేసి ఇంటిని చెప్పు చేస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. భాస్కర రావుకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని వారిని ఇప్పుడు ఎవరు ఆదుకుంటారని ఆ కుటుంబానికి ఎవరు భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఇలాంటి



ప్రవేట్‌ఫైనాన్స్‌కంపెనీల దౌర్జన్యాలను,ఆగడాలను అరికట్టాలని, పోలీస్ అధికారులు ఇలాంటి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఏ రవి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ నాయకులు ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలకు ఊపిరి కమ్యూనిస్టులే..!

- పోరాటంతోనే సమస్యలు పరిష్కారం
- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ,కృష్ణ చైతన్య



**కుక్కునూరు,మేజర్‌న్యూస్** : ఉద్యమాలకు ఊపిరి ఒక్క కమ్యూనిస్ట్ లే అని పోరాటంతో సమస్య పరిస్కారం చేసేది భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ మాత్రమేనని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని. వనజ స్పష్టం చేశారు. కుక్కునూరులో మండల 16వ మహాసభ గురువారం స్థానిక చర్చి స్కూల్ ఆవరణంలో నిర్వహించారు.ఈ సమావేశం జిల్లా సమితి సభ్యులు కొన్నె.లక్ష్మయ్య, గిరిజన సంఘం అధ్యక్షుడు వరసా. పాపారావు అధ్యక్షతన జరిగింది.తొలుత కుక్కునూరు పార్టీ కార్యాలయం నుంచి కార్యకర్తలతో భారీ ర్యాలీనిర్వహించారు.కాగా సమావేశ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ మహిళా సంఘం సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరకా శ్యామల పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం సమేవేశంలో అక్కినేనివనజ మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు 45 కాంటూరు లెవల్ లో నిర్మిస్తేనే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందనిఅన్నారు.కాగా లక్షల ఎకరాలకు సాగు నీరు అంది పంటలు పండి మద్దతు ధర లభిస్తుందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు కోసం భూములతో పాటు సర్వం ఇచ్చిన త్యాగధనులతో కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు పరిహాసం అడుతుందని ఆరోపించారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలను యూనిట్‌గా తీసుకొని ప్రతి నిర్వాసితుడికి ప్యాకేజి ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. వర్షాకాలం సమీస్తున్న క్రమంలో గిరిజనులు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని,మైరుగైన వైద్యం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండీ మునీర్,పోలవరం నియోజక వర్గ ఇంచార్జి కారం.దారయ్య, కుక్కునూరు సమితి కార్యదర్శి మైసాక్షి. వెంకటా చారి,వేలేరుపాడు మండల సమితి కార్యదర్శి బాడిస.రాము,జిల్లా కౌన్సిల్ సభ్యులు ఐతా. సురేష్ బాబు,కూరాకుల. బాబురావు, మండల కార్యవర్గ సభ్యులు మడిపల్లి. రమణయ్య, రామవరంసర్పంచ్ పిట్టా ప్రసాద్ మహిళా సంఘం నాయకులు కొన్నె. జయశ్రీ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మకాయలకు గిట్టుబాటు ధర కల్పించాలి

- కిలో రూ.10లకు తగ్గిపోవడం పట్ల రైతు సంఘం ఆందోళన



**దెందులూరు,మేజర్‌న్యూస్** : నిమ్మకాయలకు గిట్టుబాటు ధర కల్పించి నిమ్మ రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం దెందులూరు మండలం రామారావు గూడెంలో నిమ్మ తోటలను పరిశీలించి నిమ్మకాయలకు వస్తున్న ధరలను రైతులను అడిగి తెలుసుకున్నారు. నిమ్మకాయల ధరలు తగ్గిపోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ మార్చి, ఏప్రిల్, మే నెలలోనే నిమ్మకాయల వినియోగం ఎక్కువగా ఉండి రైతులకు నిమ్మకాయలు అత్యధికంగా ధరలు వచ్చే సీజన్‌లో నిమ్మకాయ ధరలు భారీగా పడిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం ఇదే కాలంలో కిలో నిమ్మకాయలకు రైతుకు రూ.100లకు పైగా ధర వచ్చిందని గుర్తు చేశారు.ప్రస్తుతం కిలో నిమ్మకాయలకు రూ.10 నుండి రూ.25 మాత్రమే ధర రావడంతో నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరా నిమ్మ తోటలకు కౌలు రూ.80 వేలకు పైగా ఉందని,పెట్టుబడి ఖర్చులు కూడా రూ.70వేలకు పైగా అవుతున్నాయని అన్నారు.

నిమ్మ రైతుల ఆందోళనకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి, జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ సంఘీభావం ప్రకటించారు.ఈకార్యక్రమంలో తోట సీతారామయ్య, ఆర్. జనార్ధనరావు, ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏటిగట్టు దిగువకు దూసుకు పోయిన సిమెంటు బల్కర్

- గట్టు ఎక్కించడానికి వాహన యజమానుల ప్రయత్నాలు
- రోడ్లపై ప్రమాదకరంగా ఇసుక లారీలు - ఇసుక ర్యాంపుల గట్లు





**పోలవరం,మేజర్‌న్యూస్**:పోలవరం మండలం మహలక్ష్మిదేవిపేట శివారున బుధవారం రాత్రి ఒక సిమెంటు బల్కర్ రోడ్డుపై వేగంగా దూసుకెళుతున్న ఇసుక లారీలను తప్పించబోయి ఏటిగట్టు దిగువకు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ ,క్లీనర్ తృటిలో ప్రమాదం నుండి తప్పించుకున్నారు. గురువారం ఆ బల్కర్ని ఏటిగట్టుపైకి తేవడానికి క్రేన్లను ఉపయోగించి వాహన యజమానులు వ్యయప్రయాసలకు గురయ్యారు. ఈ క్రమంలో ఆ మార్గంలో వెళుతున్న ఆర్టీసి బస్సులు ట్రాఫిక్ జామ్లో ఇరుక్కుని ఆలస్యంగా వెళ్ళాయి. పోలవరం నుండి తాళ్ళపూడి కొవ్వూరు వరకూ ఇసుక లారీలు ఏటిగట్టుపై పార్కింగు చేయడం,వేగంగా రాకపోకలు సాగించడం వలన తరచూ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఆమార్గంలో ప్రయాణించే ఆర్టీసి ప్రైవేటు వాహనాలు ట్రాపిక్ జామ్‌లో ఇరుక్కుని ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరుకైన ఆరోడ్డు మార్గంలో రోడ్డుపై పడిన ఇసుకలో బైకులు జారి గాయాలపాలవడం వలన ప్రమాదాలకు గురవుతున్నారు. ఇసుక ర్యాంపుల కోసం ఏటిగట్టు తవ్విన ప్రాంతంలో ఎలాంటి ట్రాపిక్ సిగ్నల్స్ గానీ ప్రమాద సూచికలు గానీ లేకపోవడం వలన ఏటిగట్టు కింద నుండి రోడ్డుపైకి వచ్చే ఇసుక లారీల రాకపోకలు తెలియక ఆప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఘనంగా వైసిపి జిల్లా అధ్యక్షులు ముదునూరి జన్మదిన వేడుకలు



**యలమంచిలి,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్,మాజీ శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు జన్మదిన వేడుకలను గురువారం నరసాపురంలో ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు కేక్ కట్ చేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యలమంచిలి మండలం కన్వీనర్ఉచ్చుల స్టాలిన్‌బాబు,పొత్తూరి బుచ్చిరాజు, యలమంచిలి ఎంపీపీ ఇనుకొండ ధనలక్ష్మీ భర్త ఇనుకొండ రవికుమార్, కోరాడ శ్రీనివాస్, యడ్ల తాతా వైఎస్ఆర్సిపి పాలకొల్లు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కుక్కల బాలచంద్రన్,పోలు కొండ వెంకట్, సిర్రా నాగరాజు జవదాల సువర్ణ రాజు,పాలపర్తి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లీగల్ ఎయిడ్ కౌన్సిళ్ళు, ప్యానల్ లాయర్ల కేసులు త్వరితగతిన పూర్తి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్



**ఏలూరు,మేజర్‌న్యూస్** : రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు ,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ న్యాయవాదుల ద్వారా వాదించే ఉచిత న్యాయ సేవలుపైన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్,ప్యానల్ లాయర్లు ద్వారా విచారణ జరిగే కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు భరోసా ఇవ్వాలని సూచించారు. ఉచిత లీగల్ ఎయిడ్ కేసులను త్వరితగతిన పరిష్కరించ డానికి సంబంధిత అధికారులు సమన్వయంతో కేసులు పరిష్కరించాలని అన్నారు.ప్యానల్ లాయర్లు ,పారా లీగల్ వాలంటీర్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించేఉచిత సేవల పైన విస్తృత ప్రచారం నిర్వహించాలని అన్నారు.జూలై 5వ తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌పై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారానికి తమ వంతు కృషి చెయ్యాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాదు కోరారు.ఈ సమావేశంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ సభ్యులు,ప్యానల్ లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు అవస్థలు




**ముదినేపల్లి,మేజర్‌న్యూస్** : ముదినేపల్లి మండలంలో ఆధార్ కేంద్రాలు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. నామ్ కే గా రెండు కేంద్రాలు పని చేయడం లేదు. ఇటీవల ప్రభుత్వం ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేసుకునేందుకు వ్రాత పరీక్ష నిర్వహించగా నలుగురు అర్హత సాధించారు. వారికి ఐ డి కేటాయిస్తే వెంటనే గ్రామ సచివాలయంలో నిర్వాహణ చేపట్టవచ్చు. మండలంలో ఆధార్ నమోదు కోసం గుడివాడ ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని సాంకేతిక కారణాలతో రోజులు పడుతున్నా నమోదు కావడం లేదని వెంటనే ముదినేపల్లిలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సహకార సంఘాలు,సేవా సంస్థలు ఆదాయ పన్ను రిటన్లు దాఖలు తప్పనిసరి






**– జాయింటు కమీషనరు ప్రతాఫ్ సింగు భూక్యా**

**ఏలూరు,మేజర్‌న్యూస్** : స్థానిక డిసియంయస్ గ్రాండు కన్వెన్షన్ హాల్లో జిల్లా కో–ఆపరేటివ్ సొసైటీ సంఘాలకు ఆదాయపన్ను శాఖకు రిటన్లు దాఖలు తప్పని సరిపై,జిల్లా కోపరేటివ్ కార్యదర్శులు,పర్సన్ ఇన్చార్జిలతో ఒక్కరోజు అవగాహన సదస్సును ఆదాయపన్నుశాఖ జాయింటు కమీషనరు ప్రతాఫ్‌సింగు భుక్య నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆదాయపన్నుశాఖ జాయింటు కమీషనరు మాట్లాడుతూ సహకార సంఘాలు సేవా సంఘాలు అయినా ఆదాయ పన్ను శాఖకు క్రమం తప్పకుండా రిటన్లు దాఖలు చేసి సహకరించాలని అన్నారు. ఏలూరు జిల్లాలో 158 కో–పరేటివ్ సహకార సంఘాలలో 155 సంఘాలు పూర్తిస్థాయిలో కంప్యూటరీకరణ అగుట శుభపరిణామం అన్నారు. మిగతా మూడు కో–పరేటివ్ సహకార సంఘాలు కూడా కంప్యూటరీకరణ చెయ్యాలని సూచించారు.ఆదాయపన్ను శాఖ లాగిన్ ద్వారానే ఆదాయ పన్ను రిటన్లు దాఖలు చెయ్యాలని, మాన్యువల్ కు అవకాశం లేదని పాత పద్దతులకు స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు.కో–పరేటివ్ సహకార సంఘాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీలు పొందాలి అంటే ఆదాయపన్ను శాఖకు రిటన్లు దాఖలు చేసి ఏటువంటి పెండింగులు, బకాయిలు లేకుండా చూసుకోవాలని ఆయా కో–అపరేటివ్ సహకార సంఘాలుదే బాధ్యత అన్నారు.
జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి కో–అపరేటివ్ సహకార సంఘాలు ఆదాయపన్ను రిటన్లు దాఖలు చేయుటలో ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి ఆరిమిల్లి శ్రీనివాసు, ఏలూరు ఆదాయపన్ను శాఖ అధికారి షేక్ అబ్బుల్ ఖయాం, డివిజనల్ కో–ఆపరేటివ్ అధికారిపి.త్రినాథ్,ఆడిటరు ఆర్.రాధాకృష్ణ,జిల్లా కో–ఆపరేటివ్‌సహకారసంఘాల కార్యదర్శులు,పర్సన్ ఇన్ చార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రక్తపు బొట్టు విలువైనదే



– రాయలంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కలెక్టర్ ,ఎమ్మెల్యే

**భీమవరం,మేజర్‌న్యూస్** : రక్తదానం చేయడం ద్వారా దాతల ఆరోగ్యం మరింత మెరుగుపడుతుందని,యువతలో మానవతా విలువలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం మండలం రాయలంలో జనసేన పార్టీ పట్టణ సెక్రటరీ పత్తి హరివర్ధన్ అధ్యర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో ఎమ్మెల్యే అంజిబాబు పుట్టినరోజును పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ నాగరాణి,ఎమ్మెల్యే అంజిబాబు,జనసేనపార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకొచ్చి రక్తదానం చేయాలని తద్వారా ప్రాణదాతలు కావాలని అన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) మాట్లాడుతూ ప్రతిరోజూ రక్తం అవసరం ఉండి ఎంతోమంది ఇబ్బందులకు గురౌతున్నారని, ప్రమాదాల్లో గాయపడిన వారు రక్తం కోసం పాట్లు పడుతున్నారని, రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ప్రతి రక్తపు బొట్టు విలువైనదని, రక్త దానంపై అపోహలు వీడాలన్నారు.అనంతరం 125 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్స్ అందించారు. కార్యక్రమంలో రాయలం జనసేన పార్టీ నాయకులు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

## సంకు అప్పారావు,బసవరాజు

# ఆశయాలు స్ఫూర్తిగా తీసుకోవాలి



**ఏలూరు,మేజర్‌న్యూస్** : స్వాతంత్ర సమరయోధులు, సిపిఐ సీనియర్ నాయకులు, రైతుసంఘం రాష్ట్ర నాయకులు సంకు అప్పారావు ,స్వాతంత్ర సమరయోధులు, చేనేత కార్మిక సంఘ జిల్లా నాయకులు కనకం సోం బసవరాజు ఆశయాల స్ఫూర్తిగా తీసుకొని పార్టీ నిర్మాణానికి ప్రజాసంఘాల ప్రజా సంఘాల అభివృద్ధికి సిపిఐ కార్యకర్తలు పని చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. స్థానిక 36వ డివిజన్ కనకం వారి వీధి లో గురువారం నాడు సంకు అప్పారావు , కనకం సోమ బసవరాజు వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఐ నిర్వహించింది. సంకు అప్పారావు విగ్రహానికి బండి వెంకటేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. కనకం సోం బసవరాజు చిత్రపటానికి చేనేత కార్మిక సంఘం జిల్లాకార్యదర్శి కడుపు కన్నయ్య పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురేళ్ల వరప్రసాద్ అధ్యక్షత వహించారు. బండి వెంకటేశ్వరరావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్, కడుపు కన్నయ్య మాట్లాడుతూ సంకు అప్పారావు,కనకం సోంబసవరాజు జిల్లాలో రాష్ట్రంలో సమస్యల పైన ప్రజా సమస్యల పైన చేనేత కార్మికుల సమస్యల పైన పనిచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు,సిపిఐనాయకులుగేదెల నాగేశ్వర రావు,యర్రా వెంకటేశ్వర్లు,కనకం జగన్,బేతాశంకర్, ఏఐటీయూసీ నాయకులు పోలా వెంకట భాస్కరరావు,జాడ గుర్నాథ్, సోం బసవరాజు తనయుడు కనకం గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సినిమా థియేటర్లలో ముమ్మర తనిఖీలు



**ఏలూరు,మేజర్ న్యూస్** : జిల్లా వ్యాప్తంగా సినిమా థియేటర్లపై రెవెన్యూ అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు అందులో భాగంగానే ఏలూరు నగరంలోని పలు సినిమా థియేటర్లను రెవెన్యూ అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో థియేటర్ నిర్వహణ,మౌలిక సదుపాయాలు, తినుబండారాలు వంటి అంశాలను పరిశీలించారు. నగరంలోని థియేటర్ను పరిశీలించిన అనంతరం ఏలూరు ఎమ్మార్వో నిర్వహణ బానే ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. నగరంలోని మరో సినిమా థియేటర్లో శీతల పానీయాలను 10 రూపాయలు అధికంగా అమ్ముతున్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు.

## రైతులను నిరాశ పరిచిన మద్దతు ధర

**– ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి దేగా ప్రభాకర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్** : కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో ప్రకటించిన మద్దతు ధర రైతులను మరోసారి నిరాశపరిచిందని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. బుధవారం కేంద్ర ప్రభుత్వం వరితో సహా 14 పంటలకు మద్దతు ధర ప్రకటించిందని, ఇది ఏమాత్రం రైతాంగానికి ఆమోదయోగ్యం కాదని,కేవలం కంటి తుడుపు చర్య అని మండిపడ్డారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం సి–2 ప్లస్ 50 శాతం ఆధారంగా మద్దతు ధరలు ప్రకటించాలని డిమాండ్ చేశారు.గత ఖరీఫ్ సీజన్ లో వరికి రూ.117 ప్రకటించారని, ప్రస్తుతం రూ.48లు తక్కువగా కేటాయించి సాగుకు,వ్యయానికి పొంతన లేని విధంగా మద్దతు ధర ప్రకటించి రైతులను మోడీ మరోసారి రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం విత్తనాలు,పురుగు మందుల ధరలు,డీజిల్ ధరలతో పాటు పెట్టుబడి వ్యయం గణనీయంగా పెరిగిందని,ధరలు,వ్యయం పెరిగే స్థాయిలో మద్దతు ధర పెరగకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తు లో రైతుల పక్షాన ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా వైసిపి నేత సాయి బాలాజీ జన్మదిన వేడుకలు




**యలమంచిలి,మేజర్ న్యూస్** : వైఎస్ఆర్సిపి పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) తనయుడు గుడాల సాయి బాలాజీ జన్మదిన వేడుకలను గురువారం య లమంచిలి మండలం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి య లమంచిలి మండల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి య లమంచిలి మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ బాబు, య లమంచిలి ఎంపీపీ ఇ నుకొండ ధనలక్ష్మి భర్త ఇ నుకొండ రవికుమార్, వైసీపీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కు క్కల బాలచంద్రన్, కోరాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే నిర్వాసితుల సమస్యలు పరిష్కారం





– శాసనసభ్యులు చిర్రి బాలరాజు వెల్లడి

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వంతోనే నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవుతాయని వారి జీవనభృతిని పెంచేందుకే అధికారులు ముఖాముఖి కార్యక్రమం నిర్వహించినట్లు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. బుధవారం జీలుగుమిల్లిలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో డిఆర్‌డిఏ పిడి విజయరాజు, ఐటీడీఏ పీవో రాముల నాయక్, ఆర్డీవో ఎన్వి రమణ డివిజన్ స్థాయి అన్ని శాఖల అధికారులు "నిర్వాసితులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెయ్యి కోట్లు రూపాయలు నిర్వాసితులకు పరిహారం అందించమన్నారు. నిర్వాసితులందరిని ఆర్థికంగా ఎదిగేందుకు అన్ని రకాలసహాయ సహకారాలు అందించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు వెల్లడించారు. నిర్వాసితులంతా ప్రాజెక్టు కోసం త్యాగం చేశారని వారు త్యాగానికి వెలకట్టలేమని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను రూపొందించి ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. 79 శాతం పనులు పూర్తి చేసుకున్న పోలవరం ప్రాజెక్టును, నిర్వాసితులను గత వైసిపి ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. నిర్వాసితుల పైన పోలవరం ప్రాజెక్టు పైన వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్యాకేజీలో ముడుపులు తీసుకునేందుకు అక్రమాలకు పాల్పడానికి ముందు వరుసలో నిలబడ్డారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వంలో నిర్వాసితులలో చదువుకున్న యువతకు విద్య ఉపాధి అవకాశాలు అందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. నిర్వాసితుల కాలనీలో 32 రకాల సౌకర్యాలను కల్పించాల్సి ఉన్నప్పటికీ గత వైసిపి ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న సందర్భంగా కాలనీలను తయారు చేసిందని ఆరోపించారు. ఐటిడిఏ పీఓ రాములు నాయక్ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి మాత్రమే ఐటీడీఏ కార్యాలయం పనిచేస్తుందని అన్నారు. గిరిజనులు వారికి ఏది అవసరమైన కార్యాలయానికి రావచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడి బుజ్జిబాబు, ఇంచార్జ్ ఎంపీడీవో నిఖిల్ మధు చరణ్, తహసిల్దార్ ఉదయ్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా వైసిపి జిల్లా అధ్యక్షులు ప్రసాదరాజు జన్మదిన వేడుక

– భారీ ఎత్తున తరలి వచ్చిన అభిమానులు



**నర్సాపురం,మేజర్‌న్యూస్** : జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ప్రభుత్వ మాజీ చీఫ్ విప్,ముదునూరి ప్రసాదరాజు పుట్టినరోజు వేడుక గురువారం ఆయన నివాసంలో అభిమానుల మధ్య అట్టహాసంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి జిల్లాలోని నలుమూలల నుండి పార్టీ నాయకులు, అభిమానులు ఆయన నివాసానికి తరలి వచ్చారు. వశిష్ట గోదావరి నది ఒడ్డున గల ముదునూరి నివాసం ప్రాంతం పండగ వాతావరణం నెలకొంది. కార్యకర్తలే కాకుండా, పార్టీలకతీతంగా ఆయన అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మునుపెన్నడు ఇంత పెద్ద మొత్తంలో హాజరు కాలేదని చెబుతున్నారు. సాలువాలతో ముంచెత్తి అభిమానాన్ని చాటుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ,ఎంపీపీ మైలా బత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కామన నాగిని, కేంద్ర పాలకమండలి సభ్యులు పిడి రాజు, జిల్లెల్ల దిలీప్ కుమార్,దొంగ మురళీకృష్ణ తదితరులు ముదునూరితో కేక్ కోయించి తినిపించారు. ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్లు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఇంజేటి జాన్ కెనడీ, వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కాకిలేటి ఆనంద్ కుమార్, సరిపల్లి గ్రామం ఎంపీటీసీ చిన్నం వెంకట్రావు,వైసీపీ సీనియర్ నాయకులు నల్లి జెవి.ఆర్.వర్ధనపు ఏసురత్నం వైసిపి యూత్ నాయకులు పిల్లి నవరత్నం, గోరింకల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలి






**ఏలూరు,మేజర్‌న్యూస్** : జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సార్వత్రిక సమ్మె పిలుపులో గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద ప్రజలు, వ్యవసాయ కార్మికులు పాల్గొని గ్రామీణ సమ్మె చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఏలూరు జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కంచర్ల గురవయ్య, బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక స్ఫూర్తి భవనంలో జరిగిన ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశంలో రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ కోటేశ్వరరావు,ఆవుల శేఖర్ ఏలూరు జిల్లాకు నూతన నాయకత్వాన్ని ప్రకటించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుగా కంచర్ల గురవయ్య (చింతలపూడి)జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండి వెంకటేశ్వర రావు (ఏలూరు) ఎంపిక చేశారు. జిల్లా ఉపాధ్యక్షులుగా ఏలేరుపాడు మండలానికి చెందిన మడిమి కామయ్య, నూజివీడు నియోజకవర్గానికి చెందిన కొక్కిరపాటి ఆనంద్ సహాయ కార్యదర్శులుగా జంగారెడ్డిగూడెం మండలానికి చెందిన గోలిమే బాల యేసు, కుక్కునూరు మండలానికి చెందిన కూరాకుల బాబురావును ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో 19 మందిని జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు.

# 31వ తేదీన 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ రాక

**ఏలూరు,మేజర్ న్యూస్** : 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ ఈనెల 31వ తేదీ శనివారం ఉదయం 8.30 గంటలకు ఏలూరు రెవిన్యూ గెస్ట్ హౌస్ కు చేరుకుంటారు. ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ లో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్షిస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు పాత్రికేయుల సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3.00 గంటలకు భోజన అనంతరం సా.4 గంటల నుండి 5 గం. వరకు స్థానిక కూటమి నాయకులతో సమావేశం అవుతారు. సాయంత్రం 6 గంటలకు ఏలూరు నుండి బయలుదేరి విజయవాడ వెళతారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి రాములు నాయక్ కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులతో స్పెషల్ కలెక్టర్ భేటీ



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్** : పోలవరం నిర్వాసితులకు భూమికి భూమి అందించేందుకు రెవెన్యూ అధికారులతో స్పెషల్ కలెక్టర్ సమావేశం నిర్వహించినట్లు తాసిల్దార్ ఉదయ్ కుమార్ తెలిపారు. జీలుగుమిల్లి తహసీల్దార్ కార్యాలయం లో స్పెషల్ కలెక్టర్ సరళ వందనం, ఎస్ డి సీ లు,బాలకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు జీలుగుమిల్లి తహసీల్దార్ ఉదయ్ కుమార్ వీఆర్వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చింతూరు మండలంలోని గిరిజనులకు జీలుగుమిల్లి మండలంలో భూమికి భూమి కింద ఇచ్చేందుకు ఎంత భూమి అందుబాటులో ఉన్నది అనే అంశంపై సమావేశంలో చర్చించినట్లు ఆయన తెలిపారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**పెదపాడు,మేజర్ న్యూస్** : గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలోఆ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. హనుమాన్ జంక్షన్ సంత మార్కెట్ వద్ద బుధవారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. 108 వాహనంలో క్షతగాత్రుడిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. ఇతని వివరాల కోసం పోలీసులు విచారణ చేపట్టారు.

# బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 6 మద్యం సీసాల స్వాధీనం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్**: ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఎన్ఫోర్స్మెంట్ దాడులలో పాలకొల్లు మండలం, వెదుళ్లపాలెం గ్రామంలో ఎం యస్ నారాయణ అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈదాడిలో ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఫణి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్** : జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి గురువారం ద్వారకా తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. జిల్లా కలెక్టర్‌కి ఆలయ అధికారులు పూర్ణకుంభం తో స్వాగతం పలికారు.అనంతరం స్వామివారి అంతరాలయంలో కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు జిల్లా కలెక్టర్‌కు వేద ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు కలెక్టర్‌కి స్వామి వారి తీర్థ ప్రసాదాలను,చిత్రపటాన్ని అందించారు.జిల్లా కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,ఆలయ ఈఓ మూర్తి, తదితరులు ఉన్నారు.

# రసాయనిక ఎరువుల వినియోగం తగ్గాలి





**- సేంద్రియ ఎరువుల వినియోగం పెరగాలి**
**- ప్రకృతి వ్యవసాయం సాగు పరిశీలించి, రైతులను అభినందించిన కలెక్టర్**

**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రకృతి వ్యవసాయంలో సాగు విస్తీర్ణాన్ని మరింతపెంచాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వ్యవసాయాధికారులను ఆదేశించారు. ద్వారకాతిరుమల మండలంలోని ద్వారకాతిరుమల, గుండుగొలనుకుంట, సూర్యచంద్రరావుపేట, తదితర గ్రామాలలో గురువారం సుడిగాలి పర్యటన చేసి, వ్యవసాయ, అనుబంధ రంగాల సాగు పద్ధతులను పరిశీలించారు. ముందుగా ద్వారకాతిరుమలలో ఫార్మ్ పాండ్స్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గుండుగొలనుగుంట గ్రామంలోని శ్రీ సుబ్రహ్మణేశ్వర ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని సందర్శించి ఆదర్శ రైతు ఒబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ప్రకృతి వ్యవసాయంతో సాగుచేస్తున్న కాయగూరలు, పండ్ల తోటలను కలెక్టర్ పరిశీలించారు. సాగుకు వినియోగిస్తున్న పంచగవ్య వంటి సేంద్రియ వివరాలను రైతు గోపాలకృష్ణమూర్తిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేస్తున్న దానికంటే అదనంగా 10 వేల ఎకరాలలో ప్రకృతి వ్యవసాయంతో పంటల సాగు లక్ష్యాన్ని ఈ సంవత్సరం సాధించాలన్నారు. శ్రీ సుబ్రహ్మణేశ్వర ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రం ఆదర్శ రైతు ఒబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి కేవలం అర ఎకరం భూమిలో 25 రకాల కాయగూరలు, పండ్ల ఉత్పత్తులు పంచగవ్య వంటి సేంద్రియ ఎరువులను వినియోగించి పండించడం, సేంద్రియ ఎరువుల తయారీ, ప్రకృతి వ్యవసాయంపైఇతర రైతులకు శిక్షణ కూడా అందించడం చాలా గొప్ప విషయమని గోపాల కృష్ణమూర్తిని కలెక్టర్ అభినందించారు.

అనంతరం సూర్యచంద్రరావుపేట లో బలుసు వీరభద్రయ్య క్షేత్రంలో కొబ్బరి, వక్క, అరటి, మిరియాల సాగును పరిశీలించారు. అరటిలో అంతర పంటగా కోకో పండించడంపై రైతును కలెక్టర్ అభినందించారు. కోకో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, కోకో కిలో 500 రూపాయలు చొప్పున రైతుల నుండి ఉన్న మొత్తం కోకో పంటనుకొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదన్నారు. అనంతరం పశుగ్రాసం విత్తనాలను కలెక్టర్ అధికారులతో కలిసి పొలంలో చల్లారు. అనంతరం పొలసానిపల్లిలోని ఎస్ ఎం. ఆర్. జీడిపప్పు ప్రాసెసింగ్ సెంటర్ ను కలెక్టర్ సందర్శించారు. కలెక్టర్ వెంట జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాష, డ్వామా పీడీ సుబ్బారావు, ఉద్యానవనాలు శాఖ డిడి రామ్మోహన్, మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవికుమార్, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వెంకటేష్, తహసీల్దార్ సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# స్కావెంజర్స్ కాలనీలను గుర్తించి అర్హులకు ఇళ్ల స్థలాలివ్వాలి




**భీమవరం,మేజర్ న్యూస్** : స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మ్యాన్యువల్ స్కావెంజర్ నిషేధ ,పునరావాస చట్టంకు సంబంధించిన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు జయరామ కృష్ణ, బొత్స లక్ష్మీ దుర్గ, జిల్లెల సత్య సుధామ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోమ్యాన్యువల్ స్కాంజెర్ కుటుంబ సభ్యులకు మెరుగైన అవకాశాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపాలిటీలలో పోరుగు సేవల విధానంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తూ చనిపోయిన వారి కుటుంబంలో ఉన్నవారికి తప్పనిసరిగా అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. సెప్టిక్ ట్యాంక్ పైపులను డైరెక్ట్ గా డ్రైనేజీల్లో కలిపితే క్రిమినల్ చర్యలు ఉంటాయని, ఈ విషయమై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

సభ్యులు జయరామకృష్ణ మాట్లాడుతూ తాడేపల్లిగూడెం బైపాస్ ఏర్పాట్లు కొంతమంది స్కావెంజర్స్ కుటుంబాలు ఇళ్లను కోల్పోయారని, ఒక 20 ఫ్యామిలీలు బైపాస్ పక్కన నివసిస్తున్నారని వారందరికీ ఇళ్ల స్థలాలను ఇప్పించవలసిందిగా కోరడం జరిగింది. ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ జిల్లాలో స్కావెంజర్స్ కాలనీలు ఎక్కడ ఉన్నా గుర్తించి అర్హులైన లబ్ధిదారులకు అత్యంత ప్రాధాన్యతగా ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారిని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఎస్ డబ్ల్యు ఓబి వి ఎస్ బి రామాంజనేయ రాజు, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే రామచంద్రారెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి పిచ్చయ్య,డిఎల్‌డిఓవై దోసి రెడ్డి,డ్వామా పిడి డాక్టర్ కే సిహెచ్ అప్పారావు,డిస్టిక్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు జయ రామ కృష్ణ, బొత్స లక్ష్మీ దుర్గ, జిల్లెల్ల సత్య సుధామ, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, ఆకివీడు మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు,

# నూరు శాతం క్షయవ్యాధి నిర్మూలనే లక్ష్యంగా పనిచేయాలి



**- అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం**

**భీమవరం,మేజర్ న్యూస్** : జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన టిబి ఫోరం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా సరే టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని “నిక్షయ్ మిత్ర” గా రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా కోరారు. టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టిక ఆహారం నిమిత్తం నెలకు రూ.600 లు విలువగల పౌష్టికాహార సరుకులను అందచేయాల్సి ఉంటుందన్నారు.
ఈ పథకం స్ఫూర్తి పొందిన జిల్లా కలెక్టర్ తాను కూడా నిక్షయ్ మిత్ర 25 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు దత్తత తీసుకొని ఆహారాన్ని అందించేందుకు సమావేశంలో ప్రకటించారు. ఇంటెన్సిఫైడ్ టిబి ముక్తభారత్ క్యాంపెయిన్ కింద 60 సంవత్సరాల పైబడిన వారు, షుగర్ పేషెంట్లు, రోగనిరోధక శక్తి తక్కువ ఉన్నవారు, మద్యం సేవించేవారు, పొగ తాగేవారు, గతంలో టీబీ వ్యాధిని పడినవారు, టీబీ వ్యాధిగ్రస్తుల ఇళ్లల్లో కలిసి నివసిస్తున్న వారు అంతా టిబి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. పౌష్టికాహారం తదితర సమాచారంతో కూడిన గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ జి.గీతాబాయి,అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ బి.భాను నాయక్,డిసి హెచ్ ఎస్ డాక్టర్ పి.సూర్యనారాయణ,మన హాస్పిటల్ డాక్టర్ డి.మల్లికార్జున రావు, డ్వామా పిడి కె సి హెచ్ అప్పారావు, డిపిఓ దోసి రెడ్డి,డిఎన్ఎంఓ డాక్టర్ వై.క్రాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎఎన్ఎం ఆత్మహత్య ?



**ఏలూరు,మేజర్ న్యూస్** : శాంతి నగర్ 21వ డివిజన్ ఎఎన్ఎం గా పనిచేస్తున్న కళ్యాణి అనే యువతి రెండు రోజులుగా కనిపించడం లేదు అని పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. అయితే ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. వివరాల్లోకెళ్తే తాను నిర్వహిస్తున్న వృత్తి ఎంతో కష్టంతో కూడుకున్నదని, ఉన్న ఏరియా పరిధిలో అన్ని చోట్లకి తిరగాల్సి ఉంటుంది. ఈ నేపద్యంలో పని ఒత్తిడి ఎక్కువ అవ్వటం వల్ల, కరోనా మహమ్మారి విజృంభించు ఉన్న నేపథ్యంలో పని ఒత్తిడి ఎక్కువ అవ్వటం వల్ల నేను వెళ్ళిపోతున్నాను అంటూ సహచరులతో చెప్పి వెళ్లిపోయినట్టు సమాచారం. ఇది ఇలా ఉండగా అందరూ ఆవిడ గురించి వెతకగా కనిపించకపోవడంతో 3వ పట్టణ పోలీసు స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. పోలీస్ వారు ఎంక్వయిరీ చేయగా ఫోన్ సిగ్నల్ బట్టి రాజమండ్రిలో లొకేషన్ చూపిస్తుందని వారి బంధువులకు తెలియజేశారు. రాజమండ్రి కోటిలింగాల వద్ద గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఎందుకు ఆత్మహత్య చేసుకున్నది అన్నది ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై కేసు నమోదు చేసిన రాజమండ్రి 3వ పట్టణ పోలీసులు సూసైడ్ ఎందుకు చేసుకోవలసి వచ్చినది అనే వివరాలు తెలియాల్సి ఉన్నది.

# మంచితనమే ఎమ్మెల్యే అంజిబాబు సొంతం

**- బ్లింక్ ఇట్ సూపర్ మార్కెట్‌లో పుట్టినరోజు వేడుకల్లో ప్రశంసలు**



**భీమవరం,మేజర్ న్యూస్** :మంచితనం . మానవత్వం.. మనసున్న స్వభావం ఎమ్మెల్యే అంజిబాబు కే సొంతమని పలువురు వక్తలు అన్నారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పుట్టినరోజును పురస్కరించుకుని ఒక రోజు ముందుగానే పద్మాలయ థియేటర్ రోడ్డులోని బ్లింక్ ఇట్‌సూపర్ మార్కెట్‌లో గురువారం తారకరామ కన్ స్ట్రక్షన్ చైర్మన్ పళ్ళ ఏసుబాబు అధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. డీఎస్పీ జయసూర్య, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, పలువురు డాక్టర్లు జనసేన నాయకుల పట్టణ ప్రముఖులు ఎమ్మెల్యే అంజిబాబుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే అంజిబాబును సత్కరించారు.

# అమరవీరుల త్యాగల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలి



**పెదపాడు,మేజర్ న్యూస్** : అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపునిచ్చారు. గురువారం పెదపాడులో ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, అమరవీరుడు నర్రా ఆంజనేయులు 75వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆంజనేయులు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ.రవి మాట్లాడుతూ నర్రా ఆంజనేయులు ఉన్నత చదువులు చదువుకుని పీడిత ప్రజల కోసం పనిచేశారని, ఆయన ప్రాణత్యాగం తరతరాలకు గుర్తుండిపోతుందన్నారు. నాటి కమ్యూనిస్టులు త్యాగాలు ఫలితమే అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి మార్గం చూపాయని అని అయన చెప్పారు. నేడు డబ్బు రాజకీయాలు నడుస్తున్నాయని, అయినా కమ్యూనిస్టులు అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. శ్రీనివాస్, పి.రామకృష్ణ, గ్రామ నాయకులు షేక్ కరీముల్లా, షేక్ షఫీరా, గారపాటి రాజా పాల్గొన్నారు.

# నర్సాపురం కౌన్సిల్‌లో ప్రోటోకాల్ వివాదం





**నర్సాపురం,మేజర్ న్యూస్:** మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ గురువారం జరిగింది. ఎజెండా చదవక ముందే మున్సిపల్ కమిషనర్ కారు అద్దెపై పలువురు కౌన్సిలర్లు వ్యక్తం చేస్తున్న అభిప్రాయాన్ని వివరించాలని కమిషనర్‌ను చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ అడిగారు. నిబంధనల ప్రకారం మున్సిపల్ కమిషనర్ ఉపయోగిస్తున్న కారు అద్దె నెలకు రు 35 వేలు అని డ్రైవర్‌తో సహా ఈ అద్దె ఉంటుందని, మున్సిపాలిటీకి సంబంధించిన వ్యక్తిని అదనంగా ఎందుకు వినియోగిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు.
కమిషనర్ ఎం అంజయ్య సమాధానం చెబుతూ డీజిల్ ఖర్చులు పెరగటం వల్ల నిబంధన ప్రకారం చెల్లిస్తున్న అద్దే సరిపోవటం లేదని, అందుచేతనే మున్సిపల్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు తెలిపారు. దీనిపై పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్న యోగా కార్యక్రమానికి ప్రోటోకాల్ పాటించకుండా కనీసం చైర్ పర్సన్‌కు కూడా సమాచారం ఇవ్వకపోవడం వెనుక కారణాలు ఏంటో తెలపాలని చైర్పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ కమిషనర్ను అడిగారు. ఇదే విషయమై వైస్ చైర్ పర్సన్ కామన నాగిని, మరో వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని కమిషనర్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో జరిగిన కార్యక్రమాన్ని కౌన్సిల్ సభ్యులకు ఎందుకు తెలపలేదని అవార్డు కౌన్సిలర్ వన్నెం రెడ్డి శ్రీనివాస్, వై కేఎస్, జిల్లెల్ల దిలీప్, తదితరులు అధికారుల తీరుపై మండిపడ్డారు. జూన్ నెలలో ప్రధానమంత్రి మోడీ యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు మన రాష్ట్రానికి వస్తున్నారని,కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు, యోగాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తుంటే పట్టణంలో జరిగిన కార్యక్రమానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించకపోవడం దురదృష్టకరమని వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని అన్నారు. ఈ విషయమై చాలాసేపు కమిషనర్ తీరుపై పలువురు కౌన్సిలర్లు మాట్లాడారు. పట్టణంలో జరిగిన యోగా కార్యక్రమాలకు సంబంధించిన ఖర్చులు ఎవరు భరిస్తారు. వివరించాలని కౌన్సిలర్లు నిలదీశారు. పలు విషయాలపై కోటిపల్లి సురేష్, గంగరాజు, భారతి సురేష్ తదితరులు మాట్లాడారు.అనంతరం ఎజెండాలోని పలు అంశాలను ఆమోదించారు.

# మొతాదుకు మించి ఎరువులు,పురుగు మందులతో నష్టాలు



**ఇరగవరం,మేజర్‌న్యూస్:** మొతాదుకు మించి ఎరువులు, పురుగుమందులు వాడటంవల్ల అధిక ఖర్చుతో పాటు నేల సారాన్ని కోల్పోతుందని జిల్లా వ్యవసాయధికారి జెడ్. వెంకటేశ్వరావు అన్నారు. బుధవారం మండలంలోని కాకిలేరులో ఏర్పాటుచేసినవికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు.ఖరీఫ్ సాగు ప్రాధాన్యత, మెలకువలుపై కేంద్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. ఖరీఫ్‌లో ఈవాతావరణానికి అనుకూలమైన వరి పంటను వేయడం వలన అధిక దిగుబడిని పొందవచ్చునని చెప్పారు. 1315,ఎమ్.టీ.యు 7029,1275 రకాలు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. అధిక ఎరువులు, పురుగు మందులు వాడకాన్ని వీలైనంత తగ్గించాలని సూచించారు.కార్యక్రమంలో ఏ.డి.ఆర్. ఇంచార్జ్ డా.సహదేవ్ రెడ్డి,ఎన్. మల్లికార్జునరావు, డా.సుబ్బయ్య,నాగేంద్రబాబు, డా. బిందు ప్రవీణ, వై.రాఘవేంద్రరావు, వి.ఏ. ఏ.బిందు గ్రామ సర్పంచ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీలపై దాడుల కేసుల విచారణ వేగవంతం చేయాలి





**– జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్‌న్యూస్ :** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం జరిగింది.ఈసమావేశంలో కమిటీ సభ్యులు జిల్లెల్ల సత్య సుధామ, పొన్నమండ బాలకృష్ణ, డాక్టర్ సిఎం మంగరాజు,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగిన దాడులకు సంబంధించి నమోదైన కేసులపై విచారణ వేగవంతం చేయాలని, బాదితులకు సత్వర న్యాయం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందుగా గత సమీక్ష సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న కార్యాచరణపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఈ సంవత్సరం 10వ తరగతి పరీక్షా ఫలితాలు దీనికి నిదర్శనమన్నారు. 590 మార్కులకు పైబడి సాధించిన విద్యార్థిని, విద్యార్థులను కూడా సన్మానించడం జరిగిందన్నారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం జరుగుతోందని, ఎస్సీ ఎస్టీ వర్గాల పిల్లలు పాఠశాలకు వెళ్లకుండా ఉంటున్నారని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకురాగా గతంలో ఆధార్ ఎన్రోల్ అయి ఉండడం వలన మరి ఒకసారి ఎన్రోల్ చేయడానికి సాధ్యపడదని, సంబంధిత పిల్లల వివరాలను సేకరించి ఆధార్ నమోదులో సాంకేతిక ఇబ్బందులను పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రైవేటు ఆసుపత్రులలో లభ్యం కానీ కుక్క కాటు, పాము కాటు ఇంజక్షన్లు ఆసుపత్రులలో అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా గుండెపోటుకు సంబంధించి మొదటి గంటలో ఇచ్చే ఇంజెక్షన్ కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా అందిస్తున్నామన్నారు, కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడులకు సంబంధించి కేసులు పోలీస్ స్టేషన్ స్థాయిలోనే నిర్వీర్యం అవుతున్నాయని ఎఫ్ఐఆర్ నమోదుకు జాప్యం జరుగుతుందని,దీనివల్ల బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభించడం లేదని దీనిపై అధికారులతో పర్యవేక్షణ కావాలన్నారు.కమిటీ సభ్యులు జిల్లెల సత్య సుధామ మాట్లాడుతూ ఎస్‌టి, ఎస్ సి వర్గాల వారిపై దాడులకు సంబంధించి బాధితులకు సకాలంలోని నష్టపరిహారం అందుతోంది అన్నారు.గత సమావేశంలో చర్చించిన అన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయని సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,డిఆర్ఓ మొగలి వెంకటేశ్వర్లు,అడిషనల్ ఎస్పీ యు.బీమారావు,డి ఎస్ డబ్ల్యు ఓ బి.వి.ఎస్.బి రామాంజనేయ రాజు,భీమవరం ఆర్డీవో ప్రవీణ్ కె.కుమార్ రెడ్డి,నరసాపురం ఆర్డీవో దాసిరాజు,తాడేపల్లిగూడెం ఆర్డీవో ఖతీబ్ కౌసల్ భానో,గ్రామ వార్డు సచివాలయ అధికారి వై దోసి రెడ్డి, నర్సాపురం డి.ఎస్.పి డా.జి శ్రీ వేద, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డి. పుష్ప రాణి, సిఐలు, వసతి గృహాల అధికారులు డిస్టిక్ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు,

# దుంపగడప,ఆకివీడు,అజ్జమూరు రైతులకు పరిహారం జమ

**- 2017 నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్**
**- సుమారు 200 మంది రైతులకు రూ.24 కోట్ల పైబడి పరిహారాన్ని వడ్డీతో సహా చెల్లింపు**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** దుంపగడప, ఆకివీడు, అజ్జమూరు గ్రామాల మీదగా సుమారు 6 కిలోమీటర్ల పరిధిలో ఎన్.హెచ్–165 బైపాస్ నిర్మాణానికి 2017లో రైతుల నుండి ప్యాకేజ్ వన్ లో సేకరించిన భూముల పరిహారం పొందాల్సిన ఉండగా, పలు విధాలుగా ప్రయత్నించిన పరిహారం అందుకుపోవడంతో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కలిసి పరిహారం అందకపోవడంపై రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకున్న జిల్లా కలెక్టర్ జాతీయ రహదారుల అధికారులతో సమావేశమై రైతుల సమస్యను చాకచక్యంగా పరిష్కరించారు. నాటి నుండి వడ్డీతో సహా అసలు రైతుల ఖాతాలలో జమ అవడంతో రైతులు తీవ్ర హర్షాన్ని వ్యక్తం చేస్తూ గురువారం కలెక్టర్ ఛాంబర్ నందు మూడు గ్రామాల రైతుల ప్రతినిధులుగా కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి శాలువా కప్పి అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

# కడప మహానాడులో 'కాపా' సందడి



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడులో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, రావిచర్ల గ్రామ సర్పంచ్ కాపా శ్రీనివాసరావు సందడి చేశారు. రావిచెర్ల గ్రామం నుండి మహానాడుకు కాపా శ్రీనివాసరావు ప్రత్యేక బస్సు,కారులలో అభిమానులను తీసుకెళ్లారు. తన అభిమానులు ఇతర నాయకులతో కాపా శ్రీనివాసరావు సందడి చేశారు. కడప గడ్డపై మహానాడు నిర్వహించడం తెలుగుదేశం పార్టీ చరిత్రలో మైలురాయిగా నిలిచిపోతుందని కాపా పేర్కొన్నారు.

# కొడుకుని చంపిన తండ్రిని అరెస్టు చేసిన పోలీసులు



**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** జల్సాలకు అలవాటు పడి ప్రతి రోజు తాగి వచ్చి,ఇంట్లో గొడవ చేస్తున్న కుమారుడిని అతని తండ్రి కొడుకు ఆగడాలు భరించలేక తనయుని చంపిన దుర్ఘటనలో జంగారెడ్డిగూడెం సీఐ వి కృష్ణ బాబు తండ్రి కొప్పుల నాగేశ్వరరావును అరెస్టు చేశారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు డిఎస్పి రవిచంద్ర ఆధ్వర్యంలో సీఐ కృష్ణ బాబుకు అందిన సమాచారం మేరకు జంగారెడ్డిగూడెం మండలం తిరుమలాపురం గ్రామశివారు వీరన్న గూడెంలో కొయ్యలగూడెం మండలం సీతంపేట గ్రామానికి చెందిన కొప్పుల పవన్‌కుమార్(24)ను కన్నతండ్రి కొప్పుల నాగేశ్వరరావు ఈనెల 26న దారుణంగా హత్య చేశారు. తనకు రూ.25వేలు కావాలని లేదా తన ఆస్తి తనకు ఇచ్చివేయాలని గొడవపడి తండ్రిని కొట్టగా, దీనితో తండ్రి కుమారుడిపై కక్ష పెంచుకొని ఈనెల 26న వీరన్న గూడెంలో కుమారుడిని చంపినట్లు తెలిపారు.నిందితుడిని గురువారం కోర్టులోహాజరు పరుస్తున్నామని సీఐ కృష్ణబాబు తెలిపారు .అరెస్టులో సహకరించిన ఎస్సై జబీర్,ఏఎస్ఐ సంపత్ కుమార్, పిసీలు రమేష్,దిలీప్‌లు ఉన్నారని సిఐ కృష్ణబాబు తెలిపారు.